# BBC LEARNING ENGLISH
## How do I…?
## How do I make requests?

**సౌమ్య**

హాయ్ ! 'How do I...' కార్యక్రమానికి స్వాగతం. నేను సౌమ్య. ఇదిగో నాతో పాటూ...

**Sam**
And I'm Sam. Hello, everybody!

**సౌమ్య**

ఇవాల్టి కార్యక్రమంలో 'నేను ఫలానా పని చెయ్యొచ్చా?' అని ఇంగ్లీష్‌లో మర్యాదపూర్వకంగా అడగడం ఎలాగో తెలుసుకుందాం. దీనికి సంబంధించిన కొన్ని వాక్యాలు విందాం. ఈ వాక్యాలను జాగ్రత్తగా గమనించండి.

*Can I sit here, please?*

*Could I sit here, please?*

*Do you mind if I sit here?*

**సౌమ్య**

OK, so అందరూ 'ఇక్కడ కూర్చోవచ్చా?' అని అడుగుతున్నారు. So, Sam, shall we look at the language we can use to make requests?

**Sam**
Yes! The first speaker used the verb 'can'. This is very common for making requests.

**సౌమ్య**

Yes. ఇది ప్రశ్న రూపంలో ఉంటుంది కాబట్టి వాక్యంలో వస్తువు మరియు క్రియల స్థానాలు మారతాయి.
ఇక్కడ వస్తువు అంటే subject.
So 'Can I...?' అని అడగాలి. 'I can...' అని కాదు. వాక్యం మళ్లీ విందాం.

*Can I sit here, please?*


© British Broadcasting Corporation 2018

**Sam**
So you can use this to make many different requests. Like this:

*Can I speak to you?*

**సౌమ్య**

నేను మీతో మాట్లాడవచ్చా?

So 'Can I...' తరువాత base verb మాత్రమే రావాలి.

**Sam**
It's often polite to say 'please' too. Now, let's quickly practise the pronunciation together! Repeat after me:

'Can'

'Can I…'

'Can I sit here, please?'

OK, great! So now let's look at another way to make a request – we also heard 'Could I...?' We can use this in the same way as 'Can I...?' but 'could' is more polite than 'can'.

**సౌమ్య**

Yes, so 'Could I...?' is a bit more formal and polite than 'Can I...?' Let's practise the pronunciation of this.

**Sam**
'Could'

'Could I sit here, please?'

**సౌమ్య**

OK, మనకి ఇంకో పద్ధతి మిగిలిపోయింది కదూ! అదేమిటో కూడా చూద్దామా? ఇది ఇంకా చాలా మార్యాదతో కూడిన పద్ధతిలా ఉంది. కదా?


© British Broadcasting Corporation 2018

**Sam**
Yes, so we also heard 'Do you mind if I...?' Let's listen again:

*Do you mind if I sit here?*

**సౌమ్య**

ఎక్కువ మర్యాదపూర్వకంగా అడగాలంటే 'Do you mind if I...?' అని అడగొచ్చు. ఇది ప్రశ్న అని గుర్తుంచుకోండి. మీ గొంతులో ప్రశ్నార్థకం పలకాలి.

**Sam**
Yes, let's practise that quickly:

'Do you mind if I... ?'

...and you can follow it with any request.

**సౌమ్య**

అవును. ఉదాహరణకు మీరు కిటికీ తెరవాలనుకుంటే ఇలా అడగొచ్చు.
*Do you mind if I open a window?*

**సౌమ్య**

Thanks, Sam. మీకు మూడు పద్ధతుల్లో రిక్వెస్ట్ చెయ్యడం వచ్చేసింది కదా! ఇప్పుడు కొంచం సాధన చేద్దాం. మీరు మీ పెన్ తెచ్చుకోవడం మర్చిపోయారు. మీ నేస్తాన్ని పెన్ అప్పుగా అడగాలి. ఎలా అడుగుతారు? అతడు/ఆమె మీకు మంచి స్నేహితులు. మరీ అంత మర్యాదపూర్వకంగా అడగక్కర్లేదు. సరేనా? మీరు వాక్యాన్ని Sam చెప్పిన వాక్యంతో సరిపోల్చుకోండి.

**Sam**
Can I borrow your pen, please?

**సౌమ్య**

Did you say the same?
ఇప్పుడు, మీరు తొందరగా ఇంటికెళిపోవాలని మీ బాస్‌ని అడగాలి. అభ్యర్థనపూర్వకంగా అడగాలి. ఇక్కడ 'could' వాడండి.


© British Broadcasting Corporation 2018

**Sam**
Could I go home early, please?

**సౌమ్య**

చివరిగా, మీరు మీ ఫోన్ పోగొట్టుకున్నారు. ఒక ముఖ్యమైన కాల్ చేసుకోవలసి ఉంది. మీకు తెలియని ఒక వ్యక్తిని ఒకసారి ఫోన్ అడిగి కాల్ చేసుకోవాలి. ఎలా అడుగుతారు? చాలా మర్యాదపూర్వకంగా, అభ్యర్థనలాగ అడగాలి. ఇక్కడ 'mind' వాడండి.

**Sam**
Do you mind if I borrow your phone?

Ok, so now you know how to ask to do things in English – find a friend and ask them if you can borrow something!

**సౌమ్య**

Good idea! మరో 'How do I…' ఎపిసోడ్‌లో మళ్లీ కలుద్దాం. అంతవరకూ Bye!

**Sam**
Bye!


© British Broadcasting Corporation 2018